## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్

కుత్బుల్లాపూర్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకన్నహిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన కొన్ని కేసులను సీసీ కెమెరాల పుటేజీల ద్వారా ఛేదించామని తెలిపారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం



కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. శ్రావణమాసం సందర్భంగా నెలరోజుల పాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోంది.

## విద్యార్థినులకు నగదు బహుమతి అందజేత


కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

మూసాపేట: పదో తరగతి ఫలితాల్లో మూసాపేట ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులు జే. సోనియా జిల్లా ప్రథమ స్థానం, సీహెచ్. త్రివేణి ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులను అభినందించి రూ. 10 వేల నగదు బహుమతిని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణకుమారి, అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిస కావద్దు



మూసాపేట: మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కూకట్‌పల్లి సీఐ వెంకట సుబ్బారావు అన్నారు. కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాహనాల షోరూంలు తదితర ప్రాంతాల్లో శుక్రవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి ఆరోగ్యం, కుటుంబం కూడా చిన్నాభిన్నమవుతుందన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ గిరీశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి


మహమ్మద్ షాదుల్లా (ఫైల్)

మోతీనగర్: అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన ఘటన అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానిక సీఐ సామాల వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన మహమ్మద్ షాదుల్లా (27) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. భార్య, కుమార్తె ఉంది. శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే కేసు వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ మాజీద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఉప కమిషనర్ నరసింహ


జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో..


షాపూర్‌నగర్‌లో మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో..


సుభాష్‌నగర్‌లోని బోధివృక్షా ఒలంపియాడ్ స్కూల్లో..

# మువ్వన్నెల రెపరెపలు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నియోజకవర్గవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు, పారిశ్రామికవాడలు, బస్తీలు, కాలనీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పలుచోట్ల త్రివర్ణ పతకంతో భారీ ర్యాలీ చేపట్టారు. మరోవైపు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్


జీడిమెట్ల పారిశ్రామికవాడలో..


జీడిమెట్ల డివిజన్‌లో..


లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..


నెహ్రూనగర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ఎంఈవో జెమినికుమారి..


బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ..


శ్రీరామ్‌నగర్ కమిటీ హాల్ వద్ద..


చింతల్ పద్మానగర్ ఫేజ్-1లో..


రావినారాయణరెడ్డి కాలనీ కార్యాలయం వద్ద..


జీడిమెట్ల జడ్పీహెచ్‌ఎస్‌లో నోట్‌బుక్కుల పంపిణీ..


నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో..


వెంకటేశ్వరనగర్ బీపీఎస్ ఒలంపియాడ్ స్కూల్లో..


నిజాంపేట్‌లో పండ్ల పంపిణీ..


కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో ..


జగద్గిరిగుట్ట భూదేవి హిల్స్‌లో..


తిరుమల హిల్స్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జి హన్మంతరెడ్డి..


షీల్డ్‌లు పంపిణీ చేసిన కోలా వెంకటేశ్..


దూలపల్లి పీఏసీఎస్ వద్ద చైర్మన్ నరేందర్‌రాజు..


హెచ్‌ఎంటీ మానసిక వికలాంగుల ఆశ్రమంలో..


గాజులరామారం ఎస్పీఆర్ గ్లోబెల్ స్కూల్‌లో..


బాలానగర్ సీఐ నరసింహరాజును సత్కరిస్తున్న ఆర్‌ఎన్‌సీ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ చేవూరి రమేశ్


వివేకానందనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కూన జగన్‌గౌడ్


జగద్గిరిగుట్టలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ..


గండిమైసమ్మలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో..




పేట్‌బషీరాబాద్ సెయింట్ ఆన్స్ స్కూల్‌లో..


జగద్గిరిగుట్టలోని కూన మహాలక్ష్మీనగర్‌లో ..

## చిత్తారమ్మ ఆలయంలో లక్ష పుష్పార్చన

సుభాష్‌నగర్: శ్రావణ శుక్రవారం సందర్భంగా గాజులరామారంలోని చిత్తారమ్మ దేవి ఆలయంలో అమ్మవారికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు.





## గణేశ్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

మూసాపేట: గణేశ్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్ అన్నారు. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి వాహనాల పార్కింగ్ స్థలం, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్‌ను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల భద్రత ముఖ్యం అని, ప్రశాంతంగా నవరాత్రులు, నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలానగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ సురేశ్ కుమార్, ట్రాఫిక్ మేడ్చల్ డీసీపీ రాజన్ రతన్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి, కూకట్‌పల్లి సీఐ వీ సుబ్బారావు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.

## మూన్నాళ్ల..ముచ్చటే..!

- ఇష్టారాజ్యంగా సీసీ రోడ్ల తవ్వకాలు
- ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

కుత్బుల్లాపూర్: లక్షలాది రూపాయలతో వేసిన సిమెంట్ రోడ్లు మూన్నాళ్ల ముచ్చటగానే మిగులుతున్నాయి. కుత్బుల్లాపూర్ గ్రామంలోని ఓల్డ్ పంచాయతీ కార్యాలయం పక్కనే ఇటీవలే వేసిన సీసీ రోడ్డును ఓ వ్యక్తి తవ్వాడు. ఇదే విషయాన్ని స్థానికంగా ఉండే రాజకుమార్ ఉప కమిషనర్ నరసింహకు వాట్సాప్ ద్వారా ధ్వంసం చేసిన రోడ్డు ఫొటోలను పంపించి ఫిర్యాదు చేశారు. రోడ్డును డ్యామేజ్ చేసిన వారిపై పోలీసు కేసు నమోదు చేస్తామని.. జరిమానా కూడా విధిస్తామని చెప్పి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్డు వేసిన కొన్నాళ్లకే ఇలా ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతుల్లేకుండా రోడ్లు ధ్వంసం చేయడంపై ఫిర్యాదు చేస్తే కనీసం స్పందించకపోవడం సరికాదని పలువురు వాపోతున్నారు.


కుత్బుల్లాపూర్ గ్రామం పాత పంచాయతీ కార్యాలయం పక్కనే తవ్విన సీసీ రోడ్డు

## ఆటో కార్మికుల యూనియన్ ఎన్నికలు


నాయకోటి నరసింహ, లావుడియా బాబు నాయక్‌ను సన్మానిస్తున్న సభ్యులు

నిజాంపేట్: ప్రగతినగర్ టూ జేఎన్‌టీయూ ఆటో కార్మికుల యూనియన్ సీఐటీయూ అనుబంధం సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రగతినగర్ సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. అధ్యక్షుడు, ప్రగతినగర్ 3వ డివిజన్ కార్పొరేటర్ వెంకట్రామయ్య, సీఐటీయూ ట్రాన్స్‌పోర్టర్ రంగం జిల్లా కార్యదర్శి శంకర్, సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, బాలవెంకటేశ్వరావు, శంకర్‌రావు రాథోడ్, సంతోష్, ఎం.శంకర్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఆటో కార్మికుల ఎన్నికల్లో మొత్తం 102 ఓట్లు ఉన్నాయి. నాయకోటి నరసింహ, లావుడియా బాబు నాయక్ పోటీ పడగా నాయకోటి నరసింహ అధ్యక్షుడిగా గెలుపొందారు. రెండో స్థానంలో ఉపాధ్యక్షుడిగా లావుడియా బాబు నాయక్ ఎన్నికయ్యారు. ఆటో యూనియన్ కార్మిక సంఘానికి నూతన గౌరవ అధ్యక్షుడిగా రాథోడ్ సంతోష్ నియమితులయ్యారు. కార్యక్రమంలో ఆటో స్టాండ్ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, ప్రభుదాస్, సింగోటి, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు జమీన్, మహేశ్‌రెడ్డి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులపై నిఘా



బాలానగర్: పాత నేరస్తులపై నిఘా ఉంటుందని బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేశ్ పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ ఆడిటోరియంలో బాలానగర్, సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని 34 మంది పాత నేరస్తులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు టి. నరసింహరాజు, శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. కొత్త నిబంధనలు సూచిస్తూ నేరస్తులు చట్టానికి లోబడి ఉండాలని, భవిష్యత్తులో ఏ చిన్న నేరం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన జీవనం సాగించాలని, ఇతర నేరస్తులతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దన్నారు. పోలీసులు ఎప్పుడూ తనిఖీ చేసినా పూర్తిగా సహకరించాలన్నారు. సమావేశానికి హాజరైన వారి వివరాలు, వేలిముద్రలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నేరస్తుల కదలికలు ట్రాక్ చేసేందుకు ఈ సమాచారం ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. సమావేశంలో బాలానగర్ డీఐ సక్రమ్, సనత్‌నగర్ డీఎస్ఐ నాగరాజు, ఇతర క్రైం సిబ్బంది పాల్గొన్నారు.